**Andhra Jyothi**

# ఎస్టీ గురుకులాల్లో మరో 516 పోస్టుల భర్తీ

- రాష్ట్ర ప్రభుత్వం అనుమతి.. టీఎస్‌పీఎస్సీ ద్వారా భర్తీ

| ఖాళీలు | |
|---|---|
| ప్రిన్సిపాల్స్ | 16 |
| ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ | 350 |
| ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ | 50 |
| ఆర్ట్ టీచర్స్ (బాలుర) | 18 |
| మ్యూజిక్ టీచర్స్ (బాలికలు) | 32 |
| స్టాఫ్ నర్స్ | 50 |
| **మొత్తం -** | **516** |

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగంగా ముందుకు తీసుకుపోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా విద్యావ్యవస్థకు పెద్ద పీట వేస్తున్నది. బడుగు, బలహీనవర్గాల విద్యార్థులు చదువుకొనే గురుకులాల్లోని పోస్టుల భర్తీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది. తాజాగా గిరిజన గురుకుల సంక్షేమ హాస్టళ్లలో 516 పోస్టులను భర్తీ చేసేందుకు అనుమతి ఇచ్చింది. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్‌సర్వీస్ కమిషన్ ద్వారా ఈ పోస్టులను నేరుగా ఎంపికచేసే పద్ధతిలో భర్తీ చేయాలని సోమవారం విడుదల చేసిన ఉత్తర్వుల్లో ఆర్థికశాఖ కార్యదర్శి శివశంకర్ తెలిపారు. ఎంపిక ప్రక్రియలో స్థానిక అభ్యర్థులు, సంబంధిత సబ్జెక్ట్, రోస్టర్ పాయింట్లు, విద్యార్హతలు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. కాగా ఇప్పటికే గిరిజన సంక్షేమశాఖలో 436 పోస్టులకు ఆర్థికశాఖ ఆమోదముద్ర వేసిన సంగతి తెలిసిందే.